కుల వ్యతిరేక పోరాట యోధులు

# అంబేద్కర్



'విజయవిహారం' సమర్పణ

'జనహర్ష' ప్రచురణ

కుల వ్యతిరేక పోరాట యోధులు

# అంబేద్కర్

రచన : రమణమూర్తి,
ఎడిటర్, విజయవిహారం

**జనహర్ష పబ్లిషర్స్ ప్రై.లి.**
3-8-347, మన్సూరాబాద్, చంద్రపురి కాలనీ, ఎల్.బి.నగర్,
హైదరాబాద్ - 74.ఫోన్ : 24026053, సెల్ : 98480 19076.

# అంబేద్కర్

ప్రచురణనెం. : 10 ముద్రణ : నవంబర్, 2010 వెల : రూ.30/-

© సర్వ హక్కులు ప్రచురణకర్తవి.

వివరాలకు : జనహర్ష పబ్లిషర్స్ ప్రై. లి. 3-8-347, మన్సూరాబాద్, చంద్రపురి కాలనీ, ఎల్.బి.నగర్, హైదరాబాద్ - 500 074.
ఫోన్ : 24026053, సెల్ : 98480 19076

ప్రతులకు : జనహర్ష పబ్లిషర్స్ ప్రై. లి. 3-8-347, మన్సూరాబాద్, చంద్రపురి కాలనీ, ఎల్.బి.నగర్,
హైదరాబాద్ - 500 074. ఫోన్ : 24026053, సెల్ : 98480 19076
విశాలాంధ్ర బుక్ హౌస్, అబిడ్స్, హైద్రాబాద్. మరియు అన్ని బ్రాంచీలు.
ప్రజాశక్తి బుక్ హౌస్, చిక్కడపల్లి, హైద్రాబాద్. మరియు అన్ని బ్రాంచీలు.
దిశ బుక్ సెంటర్, చిక్కడపల్లి, హైద్రాబాద్.
నవోదయ బుక్ హౌస్, ఆర్యసమాజ్ ఎదురుగా, కాచీగూడ, హైద్రాబాద్.
నవయుగ బుక్‌హౌస్, సుల్తాన్ బజార్, కోఠి, హైద్రాబాద్. మరియు బ్రాంచీలు. మరికొన్ని పుస్తక కేంద్రాలు.

ముద్రణ : ఆకృతి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, చిక్కడపల్లి, హైద్రాబాద్. ఫోన్ : 27664525

ప్రచురణ : జనహర్ష పబ్లిషర్స్ ప్రై. లి. 3-8-347, మన్సూరాబాద్, చంద్రపురి కాలనీ, ఎల్.బి.నగర్, హైదరాబాద్ - 500 074.
ఫోన్ : 24026053, సెల్ : 98480 19076.

---

ఈ పుస్తకంపై స్పందన తెలిపేందుకు,

**'విజయవిహారం'** గురించి మరిన్ని వివరాలకు సంప్రదించండి :

**విజయవిహారం**
**జనహర్ష పబ్లిషర్స్ ప్రై.లిమిటెడ్,**
3-8-347, మన్సూరాబాద్,
చంద్రపురి కాలనీ, ఎల్.బి.నగర్,
హైదరాబాద్ - 74.
ఫోన్ :24026053,
సెల్ : 98480 19076.

**'జైభారత్'** గురించి మరిన్ని వివరాలకు సంప్రదించండి :

**షేక్ లతీఫ్**, అధ్యక్షుడు,
, ప్రధాన కార్యదర్శి,
జైభారత్ రాష్ట్ర సమితి
జైభారత్ కేంద్ర కార్యాలయం:
ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ భవన్,
3-8-420, సూర్యోదయ కాలనీ,
ఎల్.బి.నగర్, హైదరాబాద్-68.
☎:9849995538,
ఇ-మెయిల్:jaibharat02@gmail.com

# అంబేద్కర్

## కుల దహనం...

**మంటలు... ఎర్రని నాల్కలు సాచి... ఎగసి పడుతున్న మంటలు... సహస్రాబ్దాలుగా అనుభవించిన బాధలకి, అవమానాలకి, హింసలకి.. నిమ్నకులాల గుండెల్లో రగులుతున్న ప్రతీకారానికి ప్రతీకలాంటి మంటలు....**

....కొద్దిసేపట్లోనే మనుస్మృతిని దగ్ధం చేశాయి.

ఎర్రటి మంటలు ఎగజిమ్ముతున్న కాంతిలో ప్రతినిధుల ముఖాలు మాటలతో చెప్పలేని భావాల్ని వ్యక్తీకరిస్తున్నాయి. ఆ చిన్న సంఘటన వారికి వెయ్యి యుద్ధాల విజయాల విశ్వాసాన్ని ఇచ్చింది.

అంబేద్కర్ ధీర గంభీర స్వరంతో ప్రకటించారు:

"...ఇప్పుడు భారత దేశంలో ఇక అసమానత్వపు చట్టం చెల్లదు..."

అంబేద్కర్ ఊహించినట్టుగానే 'మనుస్మృతి దగ్ధం' సవర్ణుల కుల అహంకారపు ఆయువుపట్టు మీద గట్టి దెబ్బ కొట్టింది. ఈ వార్త యావత్తు హిందూ సమాజాన్ని

తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. శంకరాచార్యుల దగ్గర్నుంచి, సామాన్య హిందూ నేతల వరకూ జారీ చేసిన ఖండనల మండనలతో ఆనాటి పత్రికల పేజీలు నిండి పోయాయి.

ఈ సభని అంబేద్కర్ బహిష్కృతహితకారిణి సభ అధ్వర్యంలో పకడ్బందీ సన్నాహాలతో ...నిర్వహించారు. బహిష్కృత్ భారత్ పత్రిక అధ్వర్యంలో... ప్రచారం చేశారు. భగవద్గీతని ఉటంకించారు. పోరాటాలకి, త్యాగాలకి సిద్ధం కావాలని నూరిపోశారు.

"...నోరులేని మేకల్ని బలి ఇస్తారు కానీ, సింహాల్ని బలి ఇవ్వరు. గుర్తుంచుకోండి.." అని ఉద్బోధించారు.

అగ్రకులాలు కల్పించిన ఆటంకాలని అధిగమించి ...సభ జరిగింది. సభకి స్థలం ఇచ్చేందుకు ఎవరూ సిద్ధ పడకపోయినా...







మనుస్మృతిని దగ్ధం చేసిన చోట
వెలసిన స్మృతి చిహ్నం

అవసరమైన ఆహార పదార్థాలు, సరుకులు... అమ్మేందుకు సైతం ఎవరూ ఇష్ట పడలేదు. అయినా.. సభ మహద్‌లోనే జరపాలని పట్టుపట్టి సాధించారు అంబేద్కర్.

అంబేద్కర్ పట్టుదలకి కారణం ఉంది.

ఆ కారణం తెలుసుకోవాలంటే.... దానికి సరిగ్గా 9నెలల ముందు మహద్ గ్రామంలో జరిగిన చారిత్రక సన్నివేశాలని మననం చేసుకోవాలి.

# నీరు మనదిరా....

1927 మార్చినెల 19వ తారీకున మహారాష్ట్ర కొలాబా జిల్లా మహద్ గ్రామంలో అంబేద్కర్ అణచి వేయబడ్డ కులాల మహాసభ జరిపారు.

కుల అంతరాల కోటల్ని ముక్కలు చేసి, అణగారిన తన జాతి జనుల అభ్యున్నతి సాధించాలని, అంబేద్కర్ తన కార్యాచరణని ప్రారంభించింది అక్కడే.

అప్పటికి 3 ఏళ్ల క్రితమే... మహద్ గ్రామం మధ్యలో ఉన్న చౌదర్ చెరువులో నీళ్లని నిమ్నకులాల వారు ఎటువంటి నిషేధం లేకుండా ఉపయోగించుకోవచ్చునని.. మునిసిపాలిటీ... తీర్మానం చేసింది. అయితే ...ఆ తీర్మానం ఆచరణలోకి రాలేదు.

చట్టాన్ని అమలు చేయాలని, చెరువు నీటిపై, చట్ట ప్రకారం తమకు సంక్రమించిన హక్కును అమలు చేయాలని... అంబేద్కర్ నేతృత్వంలో జరిగిన సభ సంకల్పించింది.

సభ అనంతరం నిమ్నకులాల ప్రజలు... ఊరేగింపుగా చౌదర్ చెరువుకు బయలు దేరారు. మహద్ వీధుల గుండా సాగిన ఈ ఊరేగింపు అగ్రవర్ణాల వారిని విభ్రాంతికి గురి చేసింది. ఏరకంగా చూసినా.... ఆ రోజుల్లో అది ఒక అసాధారణమైన ఘటన.

ఊరేగింపు చౌదర్ చెరువుని సమీపించింది.

అప్పటివరకూ ఊపేసిన నినాదాల ఘోష నెమ్మదిగా సద్దుమణిగింది.

ఇంతలోనే ఊరేగింపు ముందు భాగంలో కలకలం ప్రారంభమైంది.

అం...బే...ద్క....ర్... చటుక్కున చెరువులోకి కదులుతున్నారు. ఆయన వెంట ముందు వరుస ముఖ్య కార్యకర్తలు.

జనానికి ఏంజరుగుతుందో తెలిసే లోగా అంబేద్కర్ చెరువులోకి మోకాలి లోతు



దిగిపోయారు. రెండు చేతుల్ని నీళ్ళలో ముంచి దోసిలి నిండా నీరు తీసుకున్నారు.

అంతటా నరాలు తెగిపోయేటంతటి ఉత్కంఠ.

అం....బే...ద్క....ర్.... ఆ...నీ...టి...ని... తా...గా...రు...

మరుక్షణం ...చెలరేగిన పెనుఉప్పెన కెరటంలా... జనసముద్రపు హర్షధ్వానపు ఘోష దిక్కులు పిక్కటిల్లింది. జనం ఉవ్వెత్తున ఎగసి పడ్డారు.

అందరూ చెరువులోకి దిగారు. చెరువునీరు ముఖాలమీద జల్లుకుని తన్మయులైనారు కొందరు. నీటిని తాగి వివశులైనారు. కొందరు భోరున ఏడ్చారు. అది నిజమో, కలో తెలీని సంతోషంలో కొందరు తబ్బిబ్బు అయ్యారు.

అది విముక్తి.... అది నేల తల్లి స్తన్యం అంది ఆర్తి తీరిన బిడ్డల సంతృప్తి....


"या पायऱ्यांवरून
डॉ.बाबासाहेब आंबेडकरांनी
दि.२० मार्च १९२७ रोजी
अस्पृश्यांच्या
मूलभूत मानवी हक्कांसाठी
पाणी प्राशन करून
सत्याग्रह केला."





మహద్ చెరువు ఇదే!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1499**

* * *